# శ్రీ శ్రీ కృష్ణదేవరాయల పంచశతాబ్ధి క్రీడోత్సవముల సబ్-కమిటి, అనంతపురం

Date:17-7-2010.

శ్రీశ్రీ కృష్ణదేవరాయల పంచశతాబ్ధి ఉత్సవముల సందర్భంగా క్రీడోత్సవము జరుపుటకు గౌ//శ్రీ డి. కేశవరావుగారు అడిషనల్ జాయింట్‌కలెక్టరు, సబ్-కమిటి చైర్మన్ అధ్యక్షతన 17 జూలై, 2010 దినమున ఇండోర్‌స్టేడియంనందు సమావేశము జరిగినది. ఈ సమావేశమునకు గౌ//న ప్రేమానందం, జిల్లావిద్యాశాఖాధికారి, క్రిష్టప్ప, రీజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఇంటర్‌మీడియట్, శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ ఆఫ్ ఎమ్.పి.ఇడి., శ్రీకృష్ణదేవరాయల యూనివర్శిటి, చంద్రారెడ్డి, అనంతపురం జిల్లా ఒలింపిక్ సంఘము అధ్యక్షుడు, లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లాక్రీడాభివృద్ధిఅధికారి పి.ఇ.టిలు/పి.డిలు. మరియు ఇతర సభ్యులు హాజరైనారు.

ఈ సమావేశమునందు ఈ క్రింద కనబరచిన విధముగా పోటీలు నిర్వహించుటకు నిర్ణేశించడమైనది.

**ప్రాచీన ఆట పోటీలు:** 1. కత్తిసాము, 2. కర్రసాము, 3. గరిడిసాము, 4. విలువిద్య
(పురుషులు మరియు స్త్రీలు)
5. కుస్తీ, 6. రాతిగుండు ఎత్తు పోటీలు, 7.ఇరుసుఎత్తుపోటీలు (పురుషులు మాత్రమే)

**నవీన ఆట పోటీలు:** 1. కబడ్డీ, 2. వాలీబాల్, 3. అథ్లెటిక్స్, 4. ఖో-ఖో, 5. చదరంగం
(పురుషులు మరియు స్త్రీలు)

పైపోటీలను ఈ క్రింద కనబరచిన 3 రెవన్యూ డివిజనులయందు ఎంపిక పోటీలు నిర్వహించి, డివిజనలయందు ఎంపికచేయబడినవారు పెనుగొండ జూనియర్‌కాలేజి మైదానం నందు జిల్లాపోటీలు ఆగష్టు 6వ తారీఖునుండి 8వ తారీఖువరకు జరుపబడును.

1. పెనుగొండ డివిజన్ క్రీడా పోటీలు - హిందుపురం మహాత్మాగాంధి మున్సిపల్ పాఠశాల గ్రౌండు నందు 26-7-2010 తేదీనజరుగును.

2. ధర్మవరం డివిజన్ క్రీడా పోటీలు - కళ్యాణదుర్గం ప్రభుత్వజూనియర్‌కళాశాల గ్రౌండునందు 28-7-2010 తేదీన జరుగును.

Note:ధర్మవరం డివిజన్ ప్రాచీన క్రీడాఎంపికలు 1.రాతిగుండు ఎత్తుపోటీలు 2. ఇరుసు ఎత్తుపోటీలు మాత్రము 31st July, 2010 దినమున మేడాపురము గ్రామమునందు, చెన్నేకొత్తపల్లిమండలం జరుగును.

3. అనంతపురం డివిజన్ క్రీడా పోటీలు - అనంతపురం, సంజీవరెడ్డి స్టేడియంనందు 30-7-2010 తేదీన జరుగును.

ఇట్లు,

(డి. కేశవరావు)
అడిషనల్ జాయింట్ కలెక్టరు మరియు చైర్మన్
శ్రీ శ్రీ కృష్ణదేవరాయల పంచశతాబ్ధి క్రీడోత్సవముల సబ్-కమిటి, అనంతపురం